సాక్షి
హైదరాబాద్
గురువారం । 12 । జనవరి । 2023

ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గన్‌ఫౌండ్రీ: ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు సూచించారు. బుధవారం నాంపల్లి మైదానంలో జరుగుతున్న నుమాయిష్‌లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.



పాస్‌పోర్ట్ ఆఫీస్ సిబ్బంది సేవలు భేష్

పాస్‌పోర్టులు జారీ చేయడంలో హైదరాబాద్ రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయం (ఆర్‌పీఓ) అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని ప్రముఖ సినీనటుడు చిరంజీవి అన్నారు. -8లో

25 నుంచి ఏషియా జ్యువెల్స్ ఎక్స్‌పో



బంజారాహిల్స్: ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన 50 ఆభరణాల బ్రాండ్స్ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో ఏషియా జ్యువెల్స్‌షో- 2023 నిర్వహిస్తున్నారు.



భారత్ vs కివీస్

కనీస టికెట్ ధర రూ. 850..
ఈ నెల 18న ఉప్పల్‌లో వన్డే మ్యాచ్
13 నుంచి 16 వరకు అమ్మకాలు



సాక్షి, హైదరాబాద్: సెప్టెంబర్ 22, 2022... భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగే టీ20 మ్యాచ్ టికెట్లు కొనుగోలు చేసేందుకు సికింద్రాబాద్ జింఖానా మైదానానికి వచ్చిన అభిమానులు... సరైన ఏర్పాట్లు లేక తోపులాట... పోలీసుల రంగప్రవేశం... ఏడుగురికి గాయాలు, ఆస్పత్రికి తరలింపు... ఈ ఘటనను క్రికెట్ అభిమానులు ఎవరూ మరచిపోలేరు. గతానుభవం నుంచి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) పాఠం నేర్చుకుంది. ఫ్యాన్స్ అడిగారంటూ గత మ్యాచ్ సమయంలో 'ఆఫ్‌లైన్'లో కౌంటర్ ద్వారా పరిమిత సంఖ్యలో టికెట్ల అమ్మకాలు ప్రారంభించి తీవ్ర రచ్చకు కారణమైన హెచ్‌సీఏ ఈసారి అలాంటి పొరపాటు జరగకుండా టికెట్ల అమ్మకంపై ముందే స్పష్టతనిచ్చేసింది. ఈ నెల 18న ఉప్పల్ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. దీనికి సంబంధించిన మొత్తం టికెట్లన్నీ 'ఆన్‌లైన్' ద్వారానే అమ్ముతామని... 'పేటీఎం' వెబ్‌సైట్ ద్వారా కొనుగోలు చేయాలని హెచ్‌సీఏ అధ్యక్షుడు మహమ్మద్ అజహరుద్దీన్ వెల్లడించారు. హెచ్‌సీఏ కార్యదర్శి విజయానంద్, పర్యవేక్షణ కమిటీ సభ్యుడు వంకా ప్రతాప్‌తో కలిసి ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. 2019 మార్చి 2న భారత్, ఆస్ట్రేలియా తలపడిన తర్వాత హైదరాబాద్‌లో జరుగుతున్న వన్డే మ్యాచ్ ఇదే. కలెక్షన్ పాయింట్‌ల వద్ద కూడా ఎలాంటి గందరగోళం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అజహర్ చెప్పారు.

టికెట్ల అమ్మకాల వివరాలు Paytm

- మ్యాచ్ తేదీ: జనవరి 18, మధ్యాహ్నం గం.1:30 నుంచి
- అందుబాటులో ఉన్న టికెట్లు: 29,417
- టికెట్ల ధరలు (కార్పొరేట్ బాక్స్ టికెట్ సహా): రూ. 850, రూ.1000, రూ. 1250, రూ. 1500, రూ. 2,500, రూ. 5,000, రూ.7,500, రూ.9,000, రూ.10,000, రూ. 17,700, రూ. 20,650.
- అమ్మకాల తేదీలు: జనవరి 13, 14, 15, 16 (ప్రతి రోజూ సా. 5 గంటల నుంచి)... తొలి రోజు 6 వేలు, రెండో రోజు 7 వేలు, మూడో రోజు 7 వేలు, నాలుగో రోజు మిగిలిన టికెట్లు అందుబాటులో ఉంటాయి.

ఎక్కడ: 'పేటీఎం' వెబ్‌సైట్‌లో
(ఒక్కొక్కరు గరిష్ఠంగా 4 టికెట్లే కొనవచ్చు)

ఆన్‌లైన్‌లో టికెట్ కొనుగోలు చేసే సమయంలోనే దానిని మార్చుకునే 'కలెక్షన్ పాయింట్'ను ఎంచుకోవాలి. క్యూఆర్ కోడ్ చూపిస్తే అక్కడ 'ఫిజికల్ టికెట్' ఇస్తారు. ఇది ఉంటేనే స్టేడియంలోకి అనుమతిస్తారు. మార్చుకునే సమయంలో ఏదైనా గుర్తింపు పత్రం (ఐడీ కార్డు) తప్పనిసరి.

కలెక్షన్ పాయింట్‌లు

ఎల్బీ స్టేడియం, జీఎంసీ బాలయోగి స్టేడియం–గచ్చిబౌలి (జనవరి 15 నుంచి ఉదయం. గం. 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య)

న్యూస్‌రీల్

గ్రేటర్‌పై చలి పంజా

- పలు ప్రాంతాల్లో 9.9 నుంచి 11 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్‌పై చలి పంజా విసురుతోంది. సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతుండడం, శీతల గాలులతో సిటీజన్లు గజగజలాడుతున్నారు. బుధవారం నగరంలో పలు చోట్ల 9.9 నుంచి 11 డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శివరాంపల్లిలో అత్యల్పంగా 9.9, మచ్చబొల్లారంలో 11.2, హస్తినాపురం 11.3, పటాన్‌చెరు 11.3, వెస్ట్ మారేడ్‌పల్లి 11.6, నాగోల్ 12.1, హయత్‌నగర్ 12.3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరికొన్ని చోట్ల 12 నుంచి 14 డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న 24 గంటల్లో నగరంలో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నట్లు బేగంపేట్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. చలి నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

'వసంత్ కుమార్' బాటలో హెచ్‌ఎండీఏ

- వారసత్వ కట్టడాల పరిరక్షణకు విశేష కృషి: అర్వింద్‌కుమార్



సాక్షి, సిటీబ్యూరో: నగరంలో వారసత్వ కట్టడాలు, జల వనరుల పరిరక్షణకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దివంగత వసంత్ కుమార్ చేసిన కృషి అనిర్వచనీయమైనదని మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ కొనియాడారు. బుధవారం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) కార్యాలయంలో హుడా వ్యవస్థాపక వైస్ చైర్మన్ దివంగత వసంత్‌కుమార్ భా సంస్మరణ సమావేశం జరిగింది. కార్యక్రమంలో వి.కె. భాతో కలిసి పని చేసిన ఆనాటి హుడా డైరెక్టర్ శౌరే, నాటి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రభంజన్, హుడా సీపీఆర్ఓ కృష్ణ భాజీ, ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ వ్యవస్థాపకుడు వేదకుమార్, హుడా మాజీ డైరెక్టర్ విశ్వనాథ్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్, హెచ్‌ఎండీఏ సెక్రెటరీ చంద్రయ్య, చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, డైరెక్టర్ శివశరణప్ప, ఎస్టేట్ ఆఫీసర్ గంగాధర్, ఓఎస్‌డీ రాంకిషన్, హెచ్‌ఎండీఏ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వసంత్‌కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జైనుల ర్యాలీ.. నిరసన

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జైనులు బుధవారం నగరంలోని ఫీల్‌ఖానా, బేగంబజార్, ఎంజే మార్కెట్ మీదుగా అబిడ్స్‌లోని కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ పాలిత ప్రాంతాలైన ఝార్ఖండ్, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాలు జైన మత పవిత్ర పుణ్యక్షేత్రాలను పర్యాటక ప్రాంతాలుగా మార్చడాన్ని నిరసించారు. హైదరాబాద్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. - అబిడ్స్






సంక్రాంతి కిటకిట

సంబరాల సంక్రాంతికి సొంతూరు బాట పడుతున్నారు నగరవాసులు. రైళ్లు.. ఆర్టీసీ బస్సులు.. ప్రైవేట్ వాహనాల్లో బయలుదేరుతున్నారు. బుధవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూబ్లీ బస్టాండ్ వద్ద పండగ ప్రయాణికుల రద్దీ భారీగా కనిపించింది.



జ్యోతిషం చెబుతామని..

- ఆన్‌లైన్‌లో ప్రార్థనల పేరిట నైజీరియన్‌ల వల
- వైద్యురాలికి రూ.12.45 లక్షల బురిడీ



ఓక్వుచుక్వు



ఒబివురు జొనాథన్

సాక్షి, సిటీబ్యూరో: వ్యాపారం ఫలించేలా పూజలు చేస్తామని నమ్మించి ఓ వైద్యురాలిని నిండా ముంచేసిన ఇద్దరు నైజీరియన్ సైబర్ నేరస్తులను రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ నరేందర్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నైజీరియా దేశానికి చెందిన ఓక్వు చుక్వు, ఒబివురు జొనాథన్ ఉజాకా, మైకెల్ అజుండా, డేనియల్‌లు దుస్తుల వ్యాపారం పేరుతో భారత్ వచ్చారు. న్యూఢిల్లీలోని ఉత్తమ్‌నగర్‌లో స్థిరపడ్డారు. వ్యాపారంలో నష్టాలు రావటంతో మోసాలతో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ప్లాన్ ప్రకారం మధ్యవర్తుల ద్వారా బ్యాంక్ ఖాతాలను సమీకరించారు.

- ప్రేమ సమస్యలు, వ్యాపారంలో లాభాలు వంటి వాటికి పరిష్కారం చూపిస్తామని, జ్యోతిషులుగా పేర్కొంటూ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలలో ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో నగరానికి చెందిన ఓ నేత్ర వైద్యురాలు.. తన ప్రేమ సమస్యలకు పరిష్కారం కోసం గూగుల్‌లో సెర్చ్ చేసింది. దీంతో ఆమెకు నిందితుల ప్రకటన కనిపించింది. అందులోని నంబర్‌కు ఫోన్ చేయగా.. ఉగాండాకు చెందిన లవ్ జ్యోతిషుడిగా పరిచయం చేసుకున్నారు. ప్రేమ విజయవంతం అయ్యేందుకు పూజలు, ప్రార్థనలు చేస్తానని నమ్మించి రూ.లక్ష వసూలు చేశారు. కొద్ది రోజుల్లోనే తన ప్రేమికుడు తిరిగి వైద్యురాలి చెంతకు చేరాడు. దీంతో ప్రార్థనల వల్లే లవర్ తిరిగొచ్చాడని ఆమె నమ్మింది.
- ఆ తర్వాత కొద్ది రోజులకు ఓ క్లినిక్ పెట్టుకోవాలని భావించిన వైద్యురాలు.. వ్యాపారం సజావుగా సాగేందుకు ప్రార్థనలు చేయాలని మరోసారి సైబర్ నేరస్తులను ఆశ్రయించింది. దీంతో నిందితులు రకరకాల కారణంతో ఆమె నుంచి రూ.12.45 లక్షలు వసూలు చేశారు. కానీ.. క్లినిక్ ప్రారంభమే కాలేదు. ఇంకా సొమ్ము ఇవ్వాలని నేరస్తులు బెదిరింపులు మొదలుపెట్టడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు రాచకొండ సైబర్ క్రైమ్స్‌లో ఫిర్యాదు చేసింది.
- కేసు నమోదు చేసుకున్న రాచకొండ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ గౌడ్ నేతృత్వంలోని బృందం సాంకేతిక ఆధారాలు సేకరించింది. ఢిల్లీకి వెళ్లి ఓక్వుచుక్వు, ఒబివురు జొనాథన్‌లను అరెస్టు చేశారు. ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకొచ్చి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి ఆరు సెల్‌ఫోన్లు, రూటర్‌లను స్వాధీనం చేసుకున్నారు. మైకెల్ అజుండా, డేనియల్‌లు పరారీలో ఉన్నారు. నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.



పీహెచ్‌డీ సీటు ఇప్పిస్తానని..

- రూ.4.8 లక్షలు కాజేసిన సైబర్ నేరగాడు



సాక్షి, సిటీబ్యూరో: పీహెచ్‌డీలో ప్రవేశం కోసం ఫేస్‌బుక్‌లో శోధించి రూ.4.8 లక్షలు మోసపోయాడు నగరవాసి. ప్రముఖ విశ్వవిద్యాలయంలో సీటు ఇప్పిస్తానని నమ్మించి, మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర సైబర్ నిందితుడిని రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ జే నరేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. హరియాణాలోని గుర్గావ్‌కు చెందిన మహ్మద్ రఫీక్ ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో అతని భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో సులువుగా డబ్బు సంపాదించేందుకు అడ్మిషన్‌ల పేరిట మోసం చేయాలని పథకం వేశాడు.

ఫేస్‌బుక్ ప్రొఫైల్ సృష్టించి..

- పీహెచ్‌డీ అడ్మిషన్లు ఇప్పిస్తానని రఫీక్ ఫేస్‌బుక్ ప్రొఫైల్‌ను సృష్టించాడు. పలు ఫేస్‌బుక్‌ల్లో పీహెచ్‌డీ గ్రూప్‌లలో జాయిన్ అయ్యాడు. వారణాసి కేంద్రంగా గ్లోబల్ ఎడ్యుకేటర్ కన్సల్టెన్సీ ఉందని, ప్రముఖ విశ్వ విద్యాలయాలలో పీహెచ్‌డీలో సీటు ఇప్పిస్తానని సామాజిక మాధ్యమాలలో ప్రకటనలు చేశాడు. ఫాలోవర్స్‌ను నమ్మించేందుకు నకిలీ అడ్మిషన్ డాక్యుమెంట్లను పోస్ట్ చేశాడు.
- ఈ క్రమంలో మీర్‌పేట పోలీసు స్టేషన్ పరిధికి చెందిన ఓ బాధితుడు పీహెచ్‌డీలో ప్రవేశం కోసం సామాజిక మాధ్యమంలో సెర్చ్ చేశాడు. నిధి సింగ్ పేరుతో ఓ ఖాతా కనిపించింది. అందులోని ఫోన్ నంబరులో సంప్రదించగా.. వారణాసిలో కన్సల్టెన్సీ ఉందని నమ్మించాడు. సర్టిఫికెట్లు, ఇతరత్రా వివరాలను సేకరించిన తర్వాత.. అడ్మిషన్, సెమిస్టర్, ఎగ్జామ్ ఫీజులు చెల్లించాలని సూచించడంతో రూ.4.80 లక్షలు నగదును బదిలీ చేశాడు. కానీ, సీటు రాలేదు.. కట్టిన డబ్బులూ వెనక్కి రాలేదు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు ఆశ్రయించాడు.
- కేసు నమోదు చేసుకొని రంగంలోకి దిగిన ఇన్‌స్పెక్టర్ నరేందర్ గౌడ్ నేతృత్వంలోని బృందం హరియాణాకు వెళ్లి నిందితుడు రఫీక్‌ను అరెస్టు చేసింది. ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తరలించి, జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. రూ.3 వేలు నగదుతో పాటు సెల్‌ఫోన్, రెండు డెబిట్ కార్డులు, ఓటర్ ఐడీలను స్వాధీనం చేసుకున్నారు.

పాతబస్తీ పందెం కోడి

సంక్రాంతికి బరిలో దూకనున్న పుంజులు

- ప్రత్యేక శిక్షకుడి పర్యవేక్షణలో పెంపకం
- అసీల్ రకం జాతి కోళ్లకు భారీ డిమాండ్
- పొరుగు రాష్ట్రంలో జరిగే పోటీలకు సిద్ధం

సాక్షి, సిటీబ్యూరో: సంక్రాంతి అనగానే గుర్తొచ్చేది డూ..డూ బసవన్నలు.. రంగవల్లులు.. భోగిమంటలు.. పిండి వంటలు.. వీటితో పాటు కోడి పందేలు. వీటికి పెట్టింది పేరు పొరుగు రాష్ట్రం. అక్కడ బరిలో దిగేందుకు మన పాతబస్తీ కోడి పుంజులు రెడీ అవుతున్నాయి. కాయ్ రాజా కాయ్ అంటూ పందెం రాయుళ్లు హైదరాబాదీ పుంజుల కొనుగోళ్లకు క్యూ కడుతున్నారు. సంక్రాంతికి మూడు నాలుగు నెలల నుంచి పాతబస్తీలోని పలు ప్రాంతాలతో పాటు, ఎర్రకుంట, మహేశ్వరం పందెం కోళ్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. రానున్న సంక్రాంతి సందర్భంగా పాతబస్తీలో పెంచుతున్న పందెం కోళ్లు, వాటికి ఇచ్చే ఆహారం, శిక్షణపై ప్రత్యేక కథనం.

మసాజ్.. ఈత.. పిస్తా.. బాదాం

పందెం కోళ్ల పెంపకం ఆషామాషీగా ఉండదు. దినచర్యలో భాగంగా రోజూ మసాజ్, ఈత తప్పనిసరి. ఆహారంలోనూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు. పిస్తా.. బాదాంతో పాటు నాన్‌వెజ్ కూడా తప్పనిసరి. మెనూలో తృణధాన్యాలు కూడా ఉంటాయి. పిల్లగా ఉన్నప్పటి నుంచి స్పెషల్ ట్రైనర్ పర్యవేక్షణలో శిక్షణ ఇస్తారు. నాలుగు నెలల కాలాన్ని వారాలుగా విభజించి కోడిపుంజు బలంగా తయారు చేస్తారు. సంక్రాంతికి నెల రోజుల ముందు అసలు శిక్షణ మొదలవుతుంది. ఉదయాన్నే వాటికి మౌత్ వాష్ చేయిస్తారు. పుంజుల గొంతులో ఏమైనా ఉంటే వాటిని తొలగిస్తారు. పుంజు కండరాలు బిగుతుగా ఉండేందుకు వాకింగ్ చేయిస్తారు. అటుఇటు పరుగెత్తి ఒక వేడి నీటితో (స్పెషల్ షాంపుతో కలిపి) స్నానం చేయిస్తారు. రెండు గంటల సమయం తర్వాత మళ్లీ శిక్షణ మొదలవుతుంది. ఒక పుంజును మరో పుంజుతో పోటీ పడేలా చేస్తారు. అనంతరం బాదం, నిమ్మ నూనెతో మసాజ్ చేస్తారు.

ఎంపిక కీలకం..

పందెం కోళ్లలో కొన్ని రకాలు ప్రత్యేకంగా ఉంటాయి. డేగ, నల్లకాకి, తెల్లపర్ల, నెమలి కాకి, కాకి డేగ, కత్తిరాయి, అబ్రాస్, పచ్చ కాకి, సేత్వార్, అసీల్ ప్రధానమైనవి. ఈ జాతులను రెండు నెలలపాటు వీటికి ప్రత్యేకమైన శిక్షణ కూడా ఉంటుంది. సాధారణ కోడి పుంజుల కంటే పందెంకోళ్లు భిన్నంగా ఉంటాయి. పందెం కోసం ఎంపికైన కోడికి ప్రత్యేకంగా చూసుకుంటారు. 24 గంటల పాటు వాటిపై ప్రత్యేక నిఘా పెడతారు. పందెం కోడి పోషణకు నెలకు రూ.5 వేల నుంచి 6 వేల వరకు ఖర్చవుతుంది. అసీల్ రకం కోళ్ల ధర రూ. 50 వేల నుంచి రూ.75 వేల వరకు ఉంటుంది.



మెనూ ప్రత్యేకం..

వీటికి చికెన్, ఎండు చేప ముక్కలు ధాన్యంలో కలిపి ఇస్తారు. జీడిపప్పు బాదం పిస్తా ఎండు ఖర్జూరం, కిస్మిస్, మేకపాలు వీటితో పాటు బలవర్ధక పోషకాలు ఉండే ఆహారం తినిపిస్తారు. గంట్లు, చోళ్లు, బియ్యం రాగులు మినపప్పు శనగపప్పు గోధుమ మిశ్రమాన్ని రోజూ తినిపిస్తారు. దీంతో పాటు మధ్యాహ్నం మటన్ కీమా, సాయంత్రం స్నాక్స్‌గా జొన్నలు కోడిగుడ్లు పెడతారు. ప్రతి మూడు గంటలకోసారి జీడిపప్పు బాదంపప్పు పిస్తా మిశ్రమాన్ని ఇస్తారు.



డ్యాన్స్.. డ్యాన్స్

నాంపల్లి: సిరిమువ్వ ఆర్ట్స్ డ్యాన్స్ అండ్ ఫిట్‌నెస్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి తెలుగు లలిత కళా తోరణం వేదికపై బిగ్గెస్ట్ డ్యాన్స్ క్యాంప్ హైదరాబాద్ సీజన్- 5 శీర్షికన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు డ్యాన్సులతో అదరహో అనిపించారు.





స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్

డి.నెం.5-9-76, 2వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, SBI ఎదురుగా, అమరావతి LHO, చాపెల్ రోడ్డు, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500001.

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎస్. రాధాకృష్ణ (అసిస్టెంట్ జనరల్ మేనేజర్)
ఇ-మెయిల్ ఐడి : team4samb.sec@sbi.co.in, మొబైల్ నెం.9440227288, ల్యాండ్‌లైన్ నెం. (ఆఫీస్) : 040-23251921

APPENDIX –IV A [See proviso to Rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనతలోకి తీసుకొనబడినవి. అవి దిగువ తెలిపిన విధంగా

ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి రైస్ మిల్, కాంట్రాక్టర్స్: శ్రీ కె.వెంకటేశ్వరరావు & ఇతరులు, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ కడియపు వెంకటేశ్వరరావు, తండ్రి: శ్రీ కడియపు గోవిందు, ఉలకోట, రావులపాలెం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533238. నివాసం: శ్రీ కడియపు వెంకటేశ్వరరావు, తండ్రి: శ్రీ కడియపు గోవిందు, మేనేజింగ్ పార్ట్‌నర్: మెస్సర్స్ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి రైస్ మిల్, కాంట్రాక్టర్స్: శ్రీ కె.వెంకటేశ్వరరావు & ఇతరులు, డి.నెం.2-250, మెయిన్ రోడ్, రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా-533238. 2) మెస్సర్స్ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి రైస్ మిల్, కాంట్రాక్టర్స్: శ్రీ కె.వెంకటేశ్వరరావు & ఇతరులు, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ కడియపు మురళీ గోపాల్, తండ్రి: శ్రీ కడియపు వెంకటేశ్వరరావు, ఉలకోట, రావులపాలెం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533238. నివాసం: శ్రీ కడియపు మురళీ గోపాల్, తండ్రి: శ్రీ కడియపు వెంకటేశ్వరరావు, పార్ట్‌నర్: మెస్సర్స్ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి రైస్ మిల్, కాంట్రాక్టర్స్: శ్రీ కె.వెంకటేశ్వరరావు & ఇతరులు, డి.నెం.2-250, మెయిన్ రోడ్, రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా-533238. 3) మెస్సర్స్ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి రైస్ మిల్, కాంట్రాక్టర్స్: శ్రీ కె.వెంకటేశ్వరరావు & ఇతరులు, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ పేట దిగంబరరావు, తండ్రి: శ్రీ పేట వీర రాఘవులు, ఉలకోట, రావులపాలెం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533238. నివాసం: శ్రీ పేట దిగంబరరావు, తండ్రి: శ్రీ పేట వీర రాఘవులు, పార్ట్‌నర్: మెస్సర్స్ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి రైస్ మిల్, కాంట్రాక్టర్స్: శ్రీ కె.వెంకటేశ్వరరావు & ఇతరులు, డి.నెం.6-8-691/1, 4వ లైన్, ఆదిలక్ష్మి నగర్, రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా-533238. 4) మెస్సర్స్ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి రైస్ మిల్, కాంట్రాక్టర్స్: శ్రీ కె.వెంకటేశ్వరరావు & ఇతరులు, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీమతి పేట అన్నపూర్ణ సత్యవాణి, భర్త: శ్రీ పేట శ్రీనివాసరావు, ఉలకోట, రావులపాలెం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533238. నివాసం: శ్రీమతి పేట అన్నపూర్ణ సత్యవాణి, భర్త: శ్రీ పేట శ్రీనివాసరావు, పార్ట్‌నర్: మెస్సర్స్ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి రైస్ మిల్, కాంట్రాక్టర్స్: శ్రీ కె.వెంకటేశ్వరరావు & ఇతరులు, డి.నెం.6-8-691/1, 4వ లైన్, ఆదిలక్ష్మి నగర్, రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా-533238. హామీదారులు: 1) శ్రీ కడియపు వెంకటేశ్వరరావు, తండ్రి: శ్రీ కడియపు గోవిందు, డి.నెం.2-250, మెయిన్ రోడ్డు, రావులపాలెం, తూర్పు గోదావరి జిల్లా-533238. 2) శ్రీ కడియపు మురళీ గోపాల్, తండ్రి: శ్రీ కడియపు వెంకటేశ్వరరావు, డి.నెం.2-250, మెయిన్ రోడు, [illegible]

[illegible]

రిజర్వ్ ధర: రూ.6,59,13,000/-	ధరావత్తు: రూ.65,91,300/-
ఇ-వేలం తేది: 15.02.2023	
రిజర్వ్ ధర: రూ.58,32,000/-	ధరావత్తు: రూ.5,83,200/-
ఇ-వేలం తేది: 15.02.2023	
రిజర్వ్ ధర: రూ.1,24,20,000/-	ధరావత్తు: రూ.12,42,000/-
ఇ-వేలం తేది: 15.02.2023	
రిజర్వ్ ధర: రూ.44,00,000/-	ధరావత్తు: రూ.4,40,000/-
ఇ-వేలం తేది: 15.02.2023	
రిజర్వ్ ధర: రూ.18,00,000/-	ధరావత్తు: రూ.1,80,000/-
ఇ-వేలం తేది: 15.02.2023	

[illegible] INDIAN BANKS AUCTION PROPERTIES INFORMATION (IBAPI) [illegible]

... పోర్టల్ నందు మీ నమోదు కొరకు మూడు (3) పని దినములు అవసరమగును మరియు మీ నమోదు ఖాతా సులభముగా పూర్తగును. ఆగోరు ఆస్తి గల బిడ్డర్లు తమ ఇ.ఎమ్.డి వారి యొక్క బ్యాంక్ ఖాతా నుండి ibapi పోర్టల్‌లో గల (IBAPI) వాలెట్ నందు జమ చేయవలసినదిగా కోరడమైనది.

అస్తి తనిఖీ మరియు అమ్మకం యొక్క ఏదేని సందేహములు కొరకు ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ : 9440227288 లేదా బ్యాంక్ యొక్క ఆమోదిత వాల్యూయర్ ఏజెంటు మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, సెల్ : 9393944395 నందు కూడా సంప్రదించవచ్చును.

గమనిక : ఇ-వేలం తేది ముందుగా ఈ పై బకాయిలు పూర్తిగా చెల్లించబడని ఎడల పైన చెప్పబడిన ఆస్తి ఇ-వేలం అమ్మకం జరుపబడునని తెలియచేయు నోటీసుగా కూడా ఋణగ్రహీత/హామీదారులు ఈ నోటీసు ద్వారా గమనించవలెను.

అమ్మకం యొక్క పూర్తి వివరములు మరియు నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క వెబ్‌సైట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి (ఎ) https://www.sbi.co.in (బి) https://ibapi.in నందు ఇవ్వబడిన లింక్ దయచేసి చూడండి.

తేది : 05.01.2023, ప్రదేశం : హైదరాబాద్ — సం/-అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పాస్‌పోర్టు ఆఫీసు సిబ్బంది సేవలు భేష్

– సినీ హీరో చిరంజీవి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న చిరంజీవి

సనత్‌నగర్: గతేడాది 6.59 లక్షలకు పైగా పాస్‌పోర్టులు జారీ చేయడంలో హైదరాబాద్ రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయం (ఆర్‌పీఓ) అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని ప్రముఖ సినీహీరో, పద్మభూషణ్ చిరంజీవి అన్నారు. ఈ నెల 1 నుంచి 15 వరకు కొనసాగే 'స్వచ్ఛతా పఖ్వాడా'లో భాగంగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సికింద్రాబాద్‌లోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం, ఎంఈఏ బ్రాంచ్ సెక్రటేరియట్, ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ సంయుక్తంగా బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆర్‌పీఓ ప్రాంగణంలో జరిగిన ఈ శిబిరంలో పాస్‌పోర్ట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఇతర వాలంటీర్లు దాదాపు 57 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చిరంజీవి మాట్లాడుతూ ఒక్క ఏడాదిలో ఆరు లక్షలకు పైగా పాస్‌పోర్ట్‌లను జారీ చేయడం అంటే సామాన్య విషయం కాదని, ఇక్కడి అధికారులు, సిబ్బంది పనితీరు వారి అంకితభావానికి నిదర్శనమన్నారు. రక్తదానం చేయడానికి పెద్ద ఎత్తున ముందుకురావడం పట్ల సిబ్బందిని, వాలంటీర్లను ఆయన ప్రశంసించారు. అలాగే రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలను చిరంజీవి అందజేశారు. ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి దాసరి బాలయ్య, అఫ్ఘనిస్తాన్, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన కాన్సుల్ జనరల్స్‌తో పాటు హైదరాబాద్‌లోని బల్గేరియా గౌరవ కాన్సుల్ జనరల్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని కదిలించేది కవిత్వం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గౌరీశంకర్ తదితరులు

గన్‌ఫౌండ్రీ: ప్రజలను జాగృతం చేసే బలమైన సాధనం కవిత్వమని, ఇది సమాజాన్ని కదిలిస్తుందని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. బుధవారం రవీంద్రభారతిలో డాక్టర్ రవిశంకర్ రచించిన 'ఔషధం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొంటున్న విద్వేషాలను నివారించడానికి మనుషుల మధ్య ప్రేమను పంచడానికి సాహిత్యం తోడ్పడుతుందని, మానవ సంబంధాల మధ్య వంతెనగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి ఎన్.బాలాచారి, పాత్రికేయుడు వర్దెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విదేశాలలో 'నర్సింగ్' విద్యకు ఫుల్ డిమాండ్

– టామ్‌కామ్ అధ్వర్యంలో గాంధీలో అవగాహన సదస్సు



సదస్సులో పాల్గొన్న ఆయా రంగాలకు చెందిన ఉన్నతాధికారులు

గాంధీఆస్పత్రి: నైపుణ్యంతోపాటు విదేశీ భాషా ప్రావీణ్యం సంపాదిస్తే ఇతర దేశాలలో నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ కార్మిక, ఉపాధి కల్పనశాఖ ప్రత్యేక కార్యదర్శి రాణి కుముదినీ అన్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) అధ్వర్యంలో సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజ్ వివేకానంద ఆడిటోరియంలో 'విదేశాలలో ఆరోగ్య రంగంలో ఉపాధి అవకాశాలు' అంశంపై బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాణికుముదినీ మాట్లాడుతూ గౌరవప్రదమైన నర్సింగ్ వృత్తిని స్వీకరించడం అభినందనీయమని, ఈ వృత్తిలో ప్రావీణ్యం సంపాదించిన వారికి కెనడా, ఆస్ట్రేలియా, యుఎస్‌ఐ వంటి పలు దేశాల నుంచి ఉద్యోగ ఆహ్వానం అందుతుందన్నారు. అర్హులైన వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోవిడ్ తర్వాత ఆరోగ్య రంగంలో వృత్తి నైపుణ్యం గల సిబ్బంది కోసం అనేక దేశాలు ఎదురుచూస్తున్నాయని, తెలంగాణ నుంచి ఇతర దేశాలకు వెళ్లేందుకు ఆసక్తి గల పేషెంట్‌కేర్, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు టామ్‌కాం ద్వారా అన్ని జిల్లాలోను అవగాహన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని టామ్‌కామ్ సీఈఓ విష్ణువర్ధన్‌రెడ్డి వివరించారు. అనంతరం అధికారులంతా ఆయా దేశాల పేరిట ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ ఒవెన్, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ కరుణాకర్‌రెడ్డి, కార్మిక ఉపాధిశాఖ కమిషనర్ నదీమ్ అహ్మద్, డీఎంఈ రమేష్‌రెడ్డి, సీఎం ఓఎస్‌డీ గంగాధర్, గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, తెలంగాణ నర్సింగ్ రిజిస్ట్రార్ విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

పరుచూరి బ్రదర్స్‌కు సన్మానం



గన్‌ఫౌండ్రీ: తెలుగు చలనచిత్ర పరిశ్రమలో రచయితలు పరుచూరి బ్రదర్స్‌ది ప్రత్యేకమైన స్థానం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. బుధవారం రవీంద్రభారతిలో సాంస్కృతిక బంధు సారిపల్లి కొండల్‌రావు, యువ కళావాహిని ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరుచూరి గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావులకు ఎన్టీఆర్ విశిష్ట రచనా పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం కేవీ రమణాచారి మాట్లాడుతూ పరుచూరి బ్రదర్స్ ఎంతోమంది రచయితలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండల్‌రావు, సినీ నటి శివపార్వతి, రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణ, యువ కళావాణి అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.





తొలి డీసీపీ... నేడు సీపీ!

నాంపల్లిలో ఉన్న సెంట్రల్ క్రైమ్ స్టేషన్ భవనం ఇప్పుడు మధ్య మండల డీసీపీ ఆఫీస్‌గా మారింది. ఆధునీకరించిన ఈ కార్యాలయాన్ని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ బుధవారం ప్రారంభించారు. 2002లో ఏర్పడిన ఈ జోన్‌కు తొలి డీసీపీగా ఈయనే వ్యవహరించారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న కొత్వాల్ ఆ ఫొటోలను మీడియాతో పంచుకున్నారు. నాడు ఆ జోన్‌కు తొలి డీసీపీగా పనిచేసి...నేడు కొత్త ఆఫీసును సీపీ హోదాలో ప్రారంభించడం ఆనందంగా ఉందని ఆనంద్ పేర్కొన్నారు. - సాక్షి, సిటీబ్యూరో

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నంద్యాల మెయిన్ బ్రాంచి, నంద్యాల
email: ubin0803791@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ ఇంటిగ్రేటెడ్ థెర్మోప్లాస్టిక్స్ లిమిటెడ్ తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్స్ పేర్లు శ్రీ ఎ.శ్రీనివాసులు రెడ్డి, శ్రీమతి వేమూరి అరవింద రాణి, శ్రీ యస్‌వి లక్ష్మిరెడ్డి, శ్రీమతి నల్లల తులసి & శ్రీమతి నల్లల అరుణ, కార్పొరేట్ ఆఫీస్: ప్లాట్ నెం. 188, ఫేజ్-II, కమలాపురి కాలనీ, హైదరాబాద్-500073. రిజిష్టర్ ఆఫీస్: సర్వే నెం.376, NH-44, మనోహరాబాద్, తూప్రాన్ మండలం, మెదక్ జిల్లా-502334. వ్యక్తిగత హామీదారులు: 1) శ్రీమతి యస్.తులసి, భర్త: శ్రీ నల్లల శ్రీధర్‌రెడ్డి, ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 2) శ్రీమతి యస్ అరవింద రాణి, భర్త: శ్రీ వేమూరి సురేష్‌కుమార్ శాస్త్రి, ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 3) శ్రీ యస్‌వి లక్ష్మి రెడ్డి, తండ్రి: శ్రీ యస్.బాలిరెడ్డి, ఇంటి నెం.30-726/డి4-4, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 4) శ్రీమతి యస్ తులసి, తండ్రి: శ్రీ యస్ వి లక్ష్మి రెడ్డి, ఇంటి నెం.30-726/డి4-4, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 5) శ్రీ ఎ. శ్రీనివాసులు రెడ్డి, తండ్రి: అంగిరెడ్డి ఓబులరెడ్డి, ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 6) శ్రీమతి నల్లల అరుణ, తండ్రి: శ్రీ యస్ వి లక్ష్మి రెడ్డి, ఇంటి నెం.30-726/డి4-4, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. కొల్లెటరల్ సెక్యూరిటీ యజమానులు: 1) శ్రీమతి యస్.పార్వతమ్మ, భర్త: లేటు శ్రీ యస్‌పివి రెడ్డి, ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 2) శ్రీ వేమూరి సురేష్ కుమార్ శాస్త్రి, తండ్రి: శ్రీ శాస్త్రి, ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 3) శ్రీ యస్.శ్రీధర్‌రెడ్డి, తండ్రి: యస్ వి లక్ష్మిరెడ్డి, ఇంటి నెం.30-726/డి4-4, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 4) శ్రీ కె.యమ్.ఫణి చరణ్, తండ్రి: శ్రీ క్షేత్రం కృష్ణప్రసాద్, ఇంటి నెం.28-1604-1, నౌమాన్ నగర్, బియస్‌యన్‌యల్ ఆఫీస్, నంద్యాల జిల్లా-518501.

విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ రక్షణ ధరావణ నోటీసు ద్వారా ఋణఖాతాను నిరర్థక ఆస్తులుగా ప్రకటించబడిన ఋణ సదుపాయములకు సంబంధించి ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా మా నంద్యాల మెయిన్ బ్రాంచి వారి వద్దనున్న మెస్సర్స్ ఇంటిగ్రేటెడ్ థెర్మోప్లాస్టిక్స్ లిమిటెడ్ యొక్క దిగువ పేర్కొనబడిన లోన్ ఖాతాకు సంబంధించి మీరు బకాయిలను / వడ్డీనిచెల్లింపులో విఫలమైనందున ది.09-11-2021 తేదీన నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది.సదరు బకాయి మొత్తము ది.09-11-2021 నాటికి రూ.13,50,57,374.70 (అక్షరాల పదమూడు కోట్ల యాభై లక్షల యాభై ఏడు వేల మూడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మరియు డెబ్బై పైసలు మాత్రమే) క్రింద తెలుపబడిన స్థిరాస్తితో హామీ ఇవ్వబడినది. ఋణ ఖాతాలోఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఋణ స్వభావము & అకౌంట్ నెం.	లిమిట్ (రూ.లలో)	బకాయి మొత్తము (రూ.లలో)
Open Cash Credit [037913046001536]	6,50,00,000.00	6,57,59,923.82
Open Cash Credit [140313100000907]	1,00,00,000.00	99,97,450.88
Letter of Credit	6,50,00,000.00	5,93,00,000.00
TOTAL		13,50,57,374.70

అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమును చెల్లించ లేదు /మీ ఋణములను తీర్చలేదు. అందునలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మొత్తము రూ.13,50,57,374.70 (అక్షరాల పదమూడు కోట్ల యాభై లక్షల యాభై ఏడు వేల మూడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మరియు డెబ్బై పైసలు మాత్రమే) [illegible]

సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ

[illegible]

2) సదరు చట్టం యొక్క 13(13) ప్రకారము, ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైనచెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు చట్టం యొక్క ఏ విధమైన అతి క్రమణలు జరిపినా తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గ్రహించవలెను.

3) సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలు కోరడమైనది.

తేది: 05-01-2023, ప్రదేశం: నంద్యాల — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.